Assemblies of the Living Elohim (1 Tim 3:15) India presents.......

ఎలోహీం ఆ పట్టణములో నున్నాడు దానికి చలనము లేదు కీర్తనలు 46:5

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :

Head office:
Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
E.G. Dist. (A.P.) India.

Website: www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Phone : 98493 85038

VOLUME : 13 SIVAN-AV 5773 (MAY-JUNE 2012) PAGES:4 ISSUE 166,167

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# మెస్సీయ శిష్యులు ఏమి బోధించారో మీకు తెలుసా?

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

– ఆది అపోస్తలులు అనేసరికి 2012 సం॥లు వెనక్కి వెళ్లాలి. అక్కడ వాళ్లు ఏమి బోధించారో తెలుసుకోవాలంటే వెనక్కి వెళ్లక తప్పదు. ఎందుకంటే నేడు చాలామంది **"అబద్ద బోధకులు, అబద్ద బోధకులు"** అంటూ రంకెలు వేస్తున్నారు. ఆది అపోస్తలులనే అబద్ద బోధకులుగా చిత్రీకరిస్తున్న నేటి బోధకుల కళ్లు తెరవబడాలంటే తప్పనిసరిగా 2012 సం॥లు వెనక్కి వెళ్లి, వారు వేసిన పునాది ఏమిటో? వారు బోధించిన నామము ఏమిటో? వారు ఏ రీతిలో బాప్తీస్మములు ఇచ్చారో? వారు ఏఏ పండుగలు చేసారో? వారు ఏ క్యాలెండర్‌ను వాడారో అన్నీ క్షుణ్ణంగా తెలుసుకోవలసిఉన్నది.

మనం తెలుగు వారము. మనకు తెలుగు బైబిలు వచ్చింది 1818వ సం॥రంలో. అప్పటినుండే మనము **యెహోవా, యేసుక్రీస్తు, దేవుడు** మొ॥గు పదములు వాడుచున్నాము. మనకంటే ముందు ఇంగ్లీషువారు ఉన్నారు. వారికి ఇంగ్లీషు బైబిలు వచ్చింది 1380లో జాన్‌విక్లిఫ్ అనే వ్యక్తి ద్వారా. అందులో **ఈసు క్రిస్టి** అని మాత్రమే ఉంది. ఆఖరికి 1611లో వచ్చిన ఇంగ్లీషు బైబిల్లో సహితం **ఈసస్ క్రైస్ట్** అని మాత్రమే ఉంది. 1700లో **జీసస్ క్రైస్ట్** అనే పేరుతో బైబిలు వెలువడింది.

1380కి ముందు అనగా 3వ శతాబ్దంలో గ్రీకులోకి క్రొత్త నిబంధన తర్జుమా చేయబడినది. అందులో రక్షకుడు అభిషిక్తుడు **(ఈసోస్ క్రిస్టోస్)** అని మాత్రమే ఉంది. ఇంకా వెనక్కి వెళ్లితే అపోస్తలులు (మొదటి శతాబ్దం) మనకు కనిపిస్తుంది. అపోస్తలులు+మన రక్షకుడైన మెస్సీయగారు వారి బోధలలో కేవలం తోరాను (ఆదికాండం నుండి మలాకి గ్రంథం వరకూ గల పుస్తకములు) మాత్రమే ఉపయోగించుచు బోధలు చేసినట్లుగా మనకు కనబడును. $3^{1/2}$ సం॥లు మెస్సీయ గారు చేసిన బోధలలో తోరాను, తోరాలోనుండి మాత్రమే ఆయన బోధించినట్లు మనం చూడగలం. ఆయన బోధించుటకు నిలువబడినప్పుడు ఆయన ఉపయోగించిన గ్రంథము **"ధర్మశాస్త్రము-ప్రవక్తల వచనములు"** మాత్రమే. లూకా 4:16-21, లూకా 24:25-27,32,44-47. మత్తయి 12:5, 23:23, లూకా 10:26, 16:17, యోహాను 7:19, 8:17, 10:34, 15:25

ఆయన శిష్యులైన అపోస్తలులు మరియు సమాజమందిరములలోని అధికారులు ఉపయోగించిన గ్రంథము **"ధర్మశాస్త్రము-ప్రవక్తల వచనములు"** మాత్రమే. అ॥కార్య 1:20, 2:16,25,30,34, 4:25-27, 7:37,42,43,47-50, 8:32, 13:15,27,33,40, అ॥కార్య 15:15,21, 23:15, 26:23, 28:23,26,27,33,34.

చరిత్ర ప్రకారం మెస్సీయగారు **B.C** 04లో పర్ణశాలల పండుగలో పుట్టారు. అటులనే ఆయన మరణం $33^{1/2}$ సం॥రాల తర్వాత **A.D** 31లో పస్కా పండుగలో చనిపోయారు. ఆయన ఉపయోగించిన గ్రంథము తోరా మాత్రమే. ఆయన చనిపోయిన తరువాత అపోస్తలులు (హెబ్రీ భాషలో వీరిని ష్లికిమ్ అంటారు) ఇశ్రాయేలీయులకు-యూదులకు బోధించినప్పుడు వారు ఉపయోగించిన గ్రంథము కూడా తోరాయే. **A.D** 45 నుండి 100 వరకూ క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయబడినవి. వారందరు హెబ్రీయులే గనుక, వారి మాతృభాష కూడా హెబ్రీయే గనుక వారు వ్రాసిన వ్రాతలన్నీ హెబ్రీలోనే అని మనము నమ్మవలసియున్నది. (సాతాను సంబంధులైన గ్రీకువారు క్రొత్తనిబంధన గ్రీకులోనే వ్రాయబడినదని చెప్పుట 100% తప్పు) ఆయన గ్రీకు దేశనివాసి కాదు, ఆయన గ్రీకు దేశంలో పుట్టలేదు. ఆయన గ్రీకు మాట్లాడలేదు. లేక పరమతండ్రి దూతలు ఆయన పేరును గ్రీకులో చెప్పలేదు. చూడండి : వాక్యంలో పరిశీలించండి.

- యోసేపునకు యావె దూత స్వప్నమందు ప్రత్యక్షమై చెప్పినపేరు **యషువ**..............మత్తయి 1:19-21
- గాబ్రియేల్ దూత మరియకు ప్రత్యక్షమై చెప్పిన పేరు **యషువ**........................ లూకా 1:26-32
- సౌలును దమస్కు రోడ్డులో పడగొట్టి యషువ యే స్వయంగా మాట్లాడి తన పేరును హెబ్రీభాషలో చెప్పాడు. ఆ పేరు **యషువ**............................................ అ॥కార్య 9:3-7

– యోసేపు, మరియ, సౌలు మొ॥గు వీరంతా హెబ్రీయులు. వీరికి యావె దూత ద్వారా, యషువ మెస్సీయ ద్వారా చెప్పబడిన పేరు **"యషువ"** మాత్రమే. ఈ నామముననే ష్లికిమ్ (అపోస్తలులు) బోధించారు, బాప్తీస్మములు యిచ్చినారు. ఈ నామములోనే రక్షణను ప్రకటించారు. ఇదే నామముపై మెస్సీయ శిష్యులు పునాది వేసారు.

ఇప్పుడు ఇదే నామమును గూర్చి మాట్లాడుతుంటే నేటి బోధకులు ఈ నామమును బోధించువారిని **"అబద్దబోధకులని"** మాట్లాడుట ఎంత అవమానకరము? అంటే ఆది అపోస్తలులే వీరికి అబద్దబోధకులుగా కనబడుతున్నారా? చాలా భయంకరమైన స్తితిలో క్రైస్తవ బోధకులు ఉన్నారు. వీరికి సత్యము అసలు తెలియదు, సత్యము చెప్పేవారిని నమ్మరు, నమ్మనివ్వరు.

యషువ మెస్సీయ ఒకే ఒక్క నిజమైన సమాజమును స్థాపించెను.

## 1. ఆ నిజమైన సమాజ స్థాపకుడు యషువ మెస్సీయ:

- నేను నా సమాజమును కట్టుదును అని అన్నాడు.................................. మత్తయి 16:18
- ఆ నిజమైన సమాజమునకు పునాది యషువ మెస్సీయ......................... 1కొరింథీ 3:11
- ఆ నిజమైన సమాజమునకు ముఖ్యమైన మూలరాయి యషువ మెస్సీయ......... ఎఫెసీ 2:20
- ఆ నిజమైన సమాజమునకు శిరస్సు యషువ మెస్సీయ...........................ఎఫెసీ 5:23
- ఆ నిజమైన సమాజమునకు గురువు యషువ మెస్సీయ.......................... మత్తయి 23:10
- ఆ నిజమైన సమాజమునకు బోధకుడును సర్వాధికారియు యషువ మెస్సీయ.... 1యోహాను 13:13
- ఆ నిజమైన సమాజమునకు రక్షకుడు యషువ మెస్సీయ......................... ఎఫెసీ 5:24
- ఆ నిజమైన సమాజమును తన స్వరక్తమిచ్చి సంపాదించుకొనెను................. అ॥కార్య 20:28

## 2. ఆ నిజమైన సమాజము ఎప్పటినుండి ఉన్నది?

- బాప్తీస్మమిచ్చు యోహాను బాప్తీస్మమిచ్చునాటినుండి ఉంది........................ మత్తయి 3:5-12
- మెస్సీయ మరణానంతరం షబ్బాత్ కు కూడినది................................లూకా 23:56
- మెస్సీయ మరణానంతరం పెంతెకోస్తు పండుగనాడు 120 మందితో కూడినది. అ॥కార్య 2:1
- పెంతెకోస్తు పండుగనాడు 3000మంది చేర్చబడిరి........................... అ॥కార్య 2:41
- తరువాత అనేక మంది చేర్చబడినారు. అ॥కార్య 2:47, 4:4, 5:14, 6:1,7, 8:12-14,38, 9:18,31,42, 10:47,48, 11:21,26, 12:24, 13:12,43,48, 14:1,21, 16:5,14,15,32-34, 17:4,5,11,12,34, 18:4,8, 19:6, 21:20

## 3. బైబిలు క్యాలెండరును కలిగి ఉన్నది:

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్స్ | ప్రపంచ క్యాలెండర్ |
|---|---|---|---|
| 1వ నెల నీసాన్/అబీబ్ | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| 2వ నెల జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1రాజులు 6:1 | ఏప్రిల్-మే |
| 3వ నెల సీవాన్ | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| 4వ నెల తమ్మూజ్ | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| 5వ నెల అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై-ఆగస్ట్ |
| 6వ నెల ఏలూల్ | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగస్ట్-సెప్టెంబర్ |
| 7వ నెల ఏతనీమ్/టిష్రీ | 30 దినములు | 1రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| 8వ నెల బూల్/మార్హెసెవాన్ | 29 దినములు | 1రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| 9వ నెల కిస్లేవ్ | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్-డిశెంబర్ |
| 10వ నెల టెబెత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| 11వ నెల శెబాట్ | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| 12వ నెల ఆదార్ | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

పండుగలు అనేవి పరమతండ్రియైన యావె ఆజ్ఞాపించినవి, లేవీ 23వ అధ్యాయము చూడండి. అవి యావె పండుగలు. అవి మానవుల నుండి గాని మానవ ఆచారమునుండి గాని వచ్చినవి కావు. పారంపర్యమైనవి అసలేకావు.

| బైబిలులోని యావె పండుగలు | క్రొత్తనిబంధనలో యషువ మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించినవి: |
|---|---|
| 1. పస్కా పండుగ<br>లేవీ 23:5 | మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యం<br>రొట్టె-ద్రాక్షారసం తీసుకుంటూ పాద ప్రక్షాళనతో ఆచరించవలసిన పండుగ. నిర్గమ 13:10 లూకా 2:41, 1కొరింథీ 5:7,8, మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-23, యోహాను 12:1, 13:1-35, అ॥కార్య 12:4, 20:6, 1కొరింథీ 11:23-31 |
| 2. పులియని రొట్టెల పండుగ<br>లేవీ 23:6-8 | అ॥కార్య 12:3, 20:6, 1కొరింథీ 5:8<br>పులిపిండిలేని ఆత్మీయ జీవితంను గూర్చియిది తెలియపరుస్తున్న పండుగ. |
| 3. వారముల పండుగ<br>(పెంతెకోస్తు పండుగ)<br>లేవీ 23:9-21 | అ॥కార్య 2:1, 20:16, 1కొరింథీ 16:9<br>అపోస్తలులంతా ఆచరించిన పండుగ ఇది<br>సౌలు ఈ పండుగకు త్వరపడుచూ యెరూషలేమునకు వెళ్లుచున్నట్లు చూడగలము. |
| 4. జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ<br>లేవీ 23:23-25 | ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ<br>2థెస్స 4:16 |
| 5. పాప ప్రాయశ్చిత్తార్థ పండుగ<br>(ఉపవాస దినము)<br>లేవీ 23:26-32 | మెస్సీయ రక్తం ద్వారా మన పాప ప్రాయశిత్తార్థమును తెలియజేయు పండుగ<br>అ॥కార్య 27:9 |
| 6. పర్ణశాలల పండుగ<br>(గుడారముల పండుగ)<br>లేవీ 23:33-35, 39-44 | యోహాను 7:2-14, 37<br>అ॥కార్య 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి తెలుగు బైబిలులో ఈ వాక్యం లేదు.<br>మెస్సీయ జన్మదినమును సూచిస్తుంది. |
| 7. అంత్య దినమైన మహాదినము<br>లేవీ 23:36+39 | యోహాను 7:37 ఇది రాబోయే తీర్పు దినమునకు సాదృశ్యమై యున్న దినము. |
| 8. వారపు విశ్రాంతిదినం<br>లేవీ 23:3 | మెస్సీయ, అపోస్తలులు ఆచరించారు<br>మత్తయి 24:20, హెబ్రీ 4:9 |
| 9. నెలపొడుపు విశ్రాంతిదినము<br>సంఖ్యా 10:10 | ఆచరించమని వ్రాయబడింది<br>కొలస్సీ 2:16,17 |

## 4. ఆరాధన దినము-షబ్బాత్ దినము (లూకా 23:56)

- సమాజముగా కూడుట................................................................ హెబ్రీ 10:24, (లేవీ 23 అధ్యాయం, 1కొరింథీ 14:26, 11:17)
- యెరూషలేములో నపుంసకుడు ఆరాధించుట.............................. .........అ॥కార్య 8:27
- యెరూషలేములో సౌలు ఆరాధించుట............................................... అ॥కార్య 24:11
- నియామక కాలమైన వారముల పండుగ.............................................అ॥కార్య 2:1
- దమస్కులోని సమాజమందిరములో ఆరాధన.......................................అ॥కార్య 9:20
- యెరూషలేములోని సమాజమందిరములో ఆరాధన.................................అ॥కార్య 9:26
- యూదయ, గలలియ, సమరయ దేశములలోని సమాజమందిరములో ఆరాధన..........అ॥కార్య 9:31
- సిరియాలోని అంతియెకయ సమాజమందిరములో ఆరాధన............................ అ॥కార్య 13:1-15
- సలమీలోని సమాజమందిరములో ఆరాధన........................................... అ॥కార్య 13:5
- పిసిదియలోని అంతియెకయ సమాజమందిరములో ఆరాధన.......................... అ॥కార్య 13:14-44
- ఈకొనియలోని సమాజమందిరములో ఆరాధన........................................ అ॥కార్య 14:1
- పెర్గెలోని సమాజమందిరములో ఆరాధన............................................అ॥కార్య 14:25
- మాసిదోనియాలోని ఫిలిప్పి సమాజమందిరములో ఆరాధన...........................అ॥కార్య 16:12,13
- థెస్సలోనీకలోని సమాజమందిరములో ఆరాధన...................................... అ॥కార్య 17:1-4
- బెరయలోని సమాజమందిరములో ఆరాధన...........................................అ॥కార్య 17:10
- ఎథెన్సులోని సమాజమందిరములో ఆరాధన..........................................అ॥కార్య 17:17
- కొరింథులోని సమాజమందిరములో ఆరాధన......................................... అ॥కార్య 18:1-4
- ఎఫెస్సులోని సమాజమందిరములో ఆరాధన......................................... అ॥కార్య 18:19
- గ్రీసులోని సమాజమందిరములో ఆరాధన............................................. అ॥కార్య 20:3
- ఫిలిప్పిలోని సమాజమందిరములో ఆరాధన.......................................... అ॥కార్య 20:5
- త్రోయలోని సమాజమందిరములో ఆరాధన........................................... అ॥కార్య 20:6

## 5. ఈ నిజమైన సమాజ స్థాపిత కేంద్రం సువార్త ప్రచారం:

- యెరూషలేము నుండి....................................................... అ॥కార్య 1:4,8, యెషయా 2:2,3
- అపోస్తలులు దీనికి పునాది వేసియున్నారు................................. 1కొరింథీ 3:10, ఎఫెసీ 2:20
- అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు మాత్రమే సేవకులు...... ఎఫెసీ 4:13
- భూదిగంతముల వరకు రక్షణార్థముగా ప్రకటించబడును .............................. అ॥కార్య 1:8;13:47

## 6. సమాజమునకు ఇవ్వబడిన పేర్లు:

- నా సమాజము ............................................ మత్తయి 16:18
- పరలోక రాజ్యము......................................... మత్తయి 16:19
- ఒకే ఒక్క సమాజము.......................................ఎఫెసీ 4:4
- సర్వాధికారి సమాజము....................................అ॥కార్య 20:28
- మెస్సీయ సమాజము....................................... రోమా 16:16
- ఎలోహీం సమాజము........................................ 1కొరింథీ 1:2
- ఎలోహీం మందిరము....................................... 1తిమోతి 3:15
- విశ్వాస గృహము.......................................... గలతీ 6:10
- ఎలోహీం ఇల్లు............................................ హెబ్రీ 3:6
- జీవముగల ఎలోహీం సమాజము.............................. 1తిమోతి 3:15

## 7. సమాజ సభ్యులను ఏమని పిలచిరి?

- విశ్వాసులు...................... కొలస్సీ 1:1
- శిష్యులు...................... మత్తయి 28:19, అ॥కార్య 6:1,7, 9:26,36,38, 14:20-22,28

- మెస్సీయ అనుచరులు...................... అ॥కార్య 11:26, 26:28, 1పేతురు 4:16
- పరిశుద్ధులు.............................. అ॥కార్య 9:41, రోమా 1:7, 1కొరింథీ 1:2, 2కొరింథీ 1:1
- సహోదరులు.............................. అ॥కార్య 1:15, గలతీ 1:2, కొలస్సీ 1:1
- భక్తిపరులు.............................. అ॥కార్య 10:1
- ఎలోహీం ప్రియులు...................... రోమా 1:7
- ప్రార్థించువారు........................... 1కొరింథీ 1:2
- ఎలోహీం సమాజము..................... 2కొరింథీ 1:1, 1థెస్స 1:1, 2థెస్స 1:1
- ఏర్పరచబడినవారు, యాత్రికులు........... 1పేతురు 1:1

**8. మెస్సీయరాత్రి భోజనము (పస్కా) నీసాన్ 14వ తేదీన:**

- మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-23, యోహాను 12:1, 13:1-35, అ॥కార్య 12:4, 20:6, 1కొరింథీ 11:23-31

**9. ఇబ్బందుల్లో వున్న ఇతర సమాజములకు సహాయము చేయుట:**

- అ॥కార్య 11:27-29, 12:25, 1కొరింథీ 16:1-6, 2కొరింథీ 8:1-24, 9:1-15

**10. బాప్తీస్మము (తవేలా)**

యషువ మెస్సీయ ఆజ్ఞననుసరించి (మత్తయి 28:19) కేఫా (పేతురు) మొట్టమొదట ఇచ్చిన ఋజువును చూద్దాం:

- కేఫా-మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు.
- యషువ మెస్సీయ నామమున ముంచి ఇచ్చుట. మూడువేలమంది ప్రజలు పొందిరి...... అ॥కార్య 2:38,
- సమరయులు పొందారు.................................................. అ॥కార్య 8:16
- అన్యజనులు పొందారు.................................................. అ॥కార్య 10:48
- యోహాను శిష్యులు పొందారు........................................ అ॥కార్య 19:5
- సౌలు పొందాడు........................................................ అ॥కార్య 9:18
- రోమీయులు పొందారు.................................................. రోమా 6:3
- గలతీయులు పొందారు.................................................. గలతీ 3:27
- పురుషులు/స్త్రీలు పొందారు............................................ అ॥కార్య 8:12
- సీమోను పొందాడు........................................................ అ॥కార్య 8:13
- నపుంసకుడు పొందాడు.................................................. అ॥కార్య 8:38,39
- కొర్నేలి యింటివారు పొందారు......................................... అ॥కార్య 10:47, 48
- లూదియ పొందింది........................................................ అ॥కార్య 16:14,15
- జైలు అధికారి పొందాడు................................................ అ॥కార్య 16:30-33
- క్రిస్పు పొందాడు........................................................ 1కొరింథీ 1:15
- అనేకులైన కొరింథీయులు పొందారు................................. అ॥కార్య 18:8
- గాయి పొందాడు........................................................ 1కొరింథీ 1:15
- అపొల్లో పొందాడు........................................................ అ॥కార్య 18:24-26,28
- స్తెఫను ఇంటివారు పొందారు......................................... 1కొరింథీ 1:16

**11. శిష్యులనుగా చేయుట:**

కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. మత్తయి 28:19; యిది యషువ యొక్క ఆజ్ఞ. అంతేగాని విశ్వాసులనుగా చేయుడి అని చెప్పలేదు. మొట్టమొదటి శతాబ్దంలో ఆది సమాజం అపోస్తలులు యషువ చెప్పిన విధంగానే చేసారు. కాని నేడు మనం చూస్తున్నది విశ్వాసులను మాత్రమే. విశ్వాసులనగా నమ్ముకున్నవారు. దయ్యాలు కూడా ఎలోహీం ఒక్కడే అని నమ్మి వణుకుతున్నాయి. ఎలోహీం వాటికి పరలోకం యిస్తాడా? అలాగే నమ్మితే చాలదు. శిష్యులంటే వెంబడించేవారు. యషువ కొరకు తమ ప్రాణాలను సహితం కోల్పోవడానికి కూడా వెనుకతీయనివారు, లూకా 14:26,27,33; యోహాను 8:31, 13:35, 15:8; విశ్వాసులు శిష్యులు మాత్రం కారు. అపోస్తలుల కార్యములు తిరుగవేసి మీరు చూస్తే అది అపోస్తలులంతా యషువ మెస్సీయ చెప్పిన విధంగా శిష్యులనే తయారు చేసినట్లు ఉంది. అననీయ అను ఒక శిష్యుడు, తబితా అనే ఒక శిష్యురాలు, తిమోతి అను ఒక శిష్యుడు, మ్నాసోనను శిష్యుడు ఈ విధంగా చూస్తే శిష్యుల సంఖ్య విస్తరించుచూ యెరూషలేం, దమస్కు, లుద్ద, లుస్త్ర, దెర్బే, ఈకోనియ, అంతియొకయ, అకయ, ఎఫెస్సు, కైసరియ, కుప్రలోనే గాక అపోస్తలులు ఏ ప్రదేశాలలో సువార్త ప్రకటించారో ఆ ప్రదేశాలలో శిష్యులనే తయారు చేసినారు. అ॥కార్య 9:10, 9:36, 16:1, 6:1, 9:19, 9:38, 14:22, 18:27, 19:1, 21:16; అసలు వాస్తవంగా చెప్పాలంటే శిష్యులనే మెస్సీయవారని పిలిచారు. అ॥కార్య 11:26; సువార్తను ప్రకటించి శిష్యులనే చేసారు. అ॥కార్య 14:21; వారు యషువ చెప్పినట్లే చేసారు.

**12. సమాజ క్షేమాభివృద్ధి కొరకు పరిచర్యలు:**

మెస్సీయ శరీరము సమాజము క్షేమాభివృద్ధి పొందుటకు,
పరిచర్య ధర్మము జరుగుటకు పరమతండ్రి 5రకాల సేవకులను ఏర్పాటు చేసాడు.

| | |
|---|---|
| **1. అపోస్తలులు** | మత్తయి 10:2-4, మార్కు 3:13-19, లూకా 6:13-16, అ॥కార్య 1:25,26, 1కొరింథీ 9:1,2 15:9, రోమా 16:7 2కొరింథీ 11:5, 12:11 |
| **2. ప్రవక్తలు** | అ॥కార్య 11:27, 13:1, 15:32 |
| **3. సువార్తికులు** | అ॥కార్య 21:8 |
| **4. కాపరులు** | యోహాను 21:15,16,18, 20:28 |
| **5. ఉపదేశకులు** | 1కొరింథీ 15:1,2,3 1కొరింథీ 4:15 |

వీళ్లను మాత్రమే పరమతండ్రి తన సమాజమును/శరీరమును క్షేమాభివృద్ధిపరచుటకు, పరిచర్య ధర్మము జరుగుటకు ఏర్పాటు చేసుకున్నాడు. ఎఫెస్సీ 4:13,14. మొదటి శతాబ్దము నుండి మెస్సీయ సమాజము మెస్సీయను చేరువరకు వీరే సమాజములను నడిపిస్తూ ఉంటారు. వీరు మెస్సీయ బోధలోను, అడుగుజాడలలోను నడుస్తున్నట్లే (1కొరింథీ 11:1, 1పేతురు 2:21) విశ్వాసులు అపోస్తలుల బోధయందును సహవాసమందును నడవవలసియున్నది (అ॥కార్య 2:42)

**13. పలకరింపు:** - షలోం (మీకు సమాధానము కలుగును గాక) లూకా 10:5,6, లూకా 24:36)

# యావె సేవకులైన మీరు ఇలా సవాల్ చేయుగలరా?

బ్రదర్ ఐజక్ ఇ. కుసుము

**1. యావె సేవకుడైన మోషే సవాల్:**

అందుకు మోషే మిక్కిలి కోపించి -నీవు వారినైవేద్యమును లక్ష్యపెట్టకుము. ఒక్క గాడిదనైనను వారి యొద్దనేను తీసుకొనలేదు; వారిలో ఎవనికిని నేను హాని చేయలేదని యావె యొద్ద మనవి చేసెను.................. సంఖ్యా 16:15

**2. యావె ప్రవక్తయైన సమూయేలు సవాల్:**

అప్పుడు సమూయేలు ఇశ్రాయేలీయులందరితో ఇట్లనెను-ఆలకించుడి....నేను తలనెరిసిన ముసలివాడను, నా కుమారులు మీ మధ్యనున్నారు; బాల్యము నాటినుండి నేటివరకు నేను మీ కార్యములను జరిగించుచు వచ్చితిని. ఇదిగో నేనున్నాను, నేనెవని యెద్దనైనను తీసుకొంటినా? ఎవని గార్దభమునైనను పట్టుకొంటినా? ఎవనికైనా అన్యాయము చేసితినా? ఎవనినైనను బాధపెట్టితినా? న్యాయము నాకు అగపడకుండా ఎవని యొద్దనైన లంచము పుచ్చుకొంటినా? ఆలాగు చేసినయెడల యావె సన్నిధిని ఆయన అభిషేకము చేయించిన వానియెదుటను వాడు నామీద సాక్ష్యము పలుకవలెను, అప్పుడు నేను మీ యెదుట దానిని మరల నిత్తుననెను.................................................................... 1సమూ 12:1-4

**3. యషువ మెస్సీయ సవాల్:**

నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?............................................ యోహాను 8:46

**4. అపోస్తలుడైన సౌలు సవాల్:**

నేను న్యాయము తప్పి మరణమునకు తగిన దేదైనను చేసిన యెడల మరణమునకు వెనుకతీయను. అ॥కార్య 25:11
ఎవని వెండినైనను, బంగారమునైనను వస్త్రములనైనను నేను ఆశింపలేదు.............................. అ॥కార్య 20:33
మేమెవనికి అన్యాయము చేయలేదు, ఎవనిని చెరుపలేదు, ఎవనిని మోసము చేయలేదు................ 2కొరింథీ 7:2
తీతు మిమ్మును మోసపుచ్చి యేమైనను ఆర్జించుకొనెనా? మేమొక్క ఆత్మవలననే ఒక్క అడుగు జాడలయందే నడుచుకోలేదా?
.................................................................................................. 2కొరింథీ 12:18
అయితే కుయుక్తిగా నడుచుకొనకయు ఎలోహీం వాక్యమును వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుట వలన ప్రతిమనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే ఎలోహీం సముఖమునందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్యకార్యములను విసర్జించియున్నాము.................................................. 2కొరింథీ 4:2

**5. నెహెమ్యా సవాల్:**

నేను యూదా దేశములో అధికారిగా నిర్ణయింపబడిన కాలము మొదలుకొని.......పండ్రెండు సంవత్సరములు అధికారికి రావలసిన సొమ్మును నేను గాని నా బంధువులుగాని తీసికొనలేదు......అయితే ఎలోహీం భయముచేత నేను ఆలాగు చేయలేదు.....భూమిసంపాదించుకొనినవారము కాము.....అధికారికి రావలసిన సొమ్మును నేను అపేక్షించలేదు....నా ఎలోహా ఈ జనులకు నేను చేసిన సకలమైన ఉపకారములనుబట్టి నాకు మేలు కలుగునట్లుగా నన్ను దృష్టించుము..నెహెమ్యా 5:14-19

చూసారు గదా! యావె సేవకుల యొక్క సవాళ్లు. వారు పరిశుద్ధాత్మపూర్ణులు, పరమతండ్రి కొరకే జీవించినవారు గనుక వారి సవాళ్లు అలా ఉన్నాయి. సమస్యలు లేని ప్రదేశం ఈ ప్రపంచంలో ఉండదు. కాని ఎన్ని సమస్యలు ఉన్నా, ఎన్ని ఉద్రిక్తతలు ఉన్నా పరమతండ్రి సేవకులు ఈలోకానికి సవాల్‌గానే జీవించారు గాని ఈ లోకస్తులుగా జీవించలేదు. పరమతండ్రియైన యావె సేవకులు తృణమాత్రులగు నరులకు భయపడరు, బాధపెట్టువారిని చూసి భయపడిపోయి పరమతండ్రిని మరిచిపోరు. యెషయా 51:11-13. పరమతండ్రి సేవకులు పరమతండ్రికే సొంతం.

-నీ తుమ్మీము నీ ఊరీము నీ భక్తునికి కలవు మస్సాలో నీవు అతని పరిశోధించితివి మెరీబా నీళ్లయొద్ద అతనితో వివాదపడితివి. అతడు-నేను వానినెరుగనని తన తండ్రిని గూర్చియు తన తల్లిని గూర్చియు అనెను. తన సహోదరులను లక్ష్యపెట్టలేదు. తన కుమారులను కుమారులని యెంచలేదు. వారు నీ వాక్యమును బట్టి నీ నిబంధనను గైకొనిరి. వారు యాకోబునకు నీ విధులను ఇశ్రాయేలునకు నీ ధర్మశాస్త్రమును నేర్పుదురు. నీ సన్నిధి నీ ధూపమును నీ బలిపీఠముమీద సర్వాంగబలిని అర్పించుదురు.................................................................. ద్వితీ 33:8-10.

**పరమతండ్రి యాజకులైన లేవీయుల ప్రతిష్ఠ చూడండి:**

అందుకు మోషే పాళెముయొక్క ద్వారమున నిలిచి-యావె పక్షమున నున్న వారందరు నా యొద్దకు రండి అనగా లేవీయులందరును అతని యొద్దకు కూడి వచ్చిరి. అతడు వారిని చూచి-మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమున కట్టుకొని పాళెములో ద్వారమునుండి ద్వారమునకు వెళ్లుచు, ప్రతివాడు తన సహోదరుని ప్రతివాడు తన చెలికానిని ప్రతివాడు తన పొరుగువానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల ఎలోహీమైన యావె సెలవిచ్చుచున్నాడనెను. లేవీయులు మోషే మాటచొప్పున చేయగా, ఆ దినమున ప్రజలలో ఇంచుమించు మూడువేలమంది కూలిరి..............................నిర్గమ 32:26-28

యషువ మెస్సీయ సువార్త సేవకు పిలిచిన శిష్యులు కూడా సర్వమూ వదులుకొని వచ్చి ఆయనను వెంబడించారు. లూకా 14:26-33, లూకా 9:59-62, మత్తయి 4:18-22, 8:21-22, 10:1-4, మార్కు 1:16-20, 2:14,15, 3:13-19, 10:28-30

యషువ మెస్సీయ ద్వారా పిలువబడిన లేక ఏర్పాటు చేయబడిన శిష్యులు **"వాక్యము బోధించుటకే"** గాని మరే ఇతర పనులకు వారు ప్రాధాన్యత ఇవ్వలేదు. -అప్పుడు పండ్రెండుగురు అపోస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహములను పిలిచి-మేము ఎలోహీం వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు అ॥కార్య 6:2, అని ఆది అపోస్తలులెవరూ సోషల్ యాక్టివిటీస్‌లో పాల్గొనలేదు. అపోస్తలుల నందరినీ పరమతండ్రి పిలిచింది సువార్త నిమిత్తమేగాని సోషల్ యాక్టివిటీస్‌లో పాల్గొనేందుకు కాదు. అందువలననే యషువ మెస్సీయ ఆజ్ఞననుసరించి మొట్ట మొదట యూదులకు సువార్త ప్రకటించబడినది. మత్తయి 10:5-7 అలా $3^{1/2}$ సం॥లు యషువ మెస్సీయ ద్వారా ఇశ్రాయేలు జనాంగాన్ని సువార్త ప్రకటింపబడగా, మిగిలిన కాలము అపోస్తలుల ద్వారా సర్వసృష్టికి సువార్త ప్రకటింపబడేలా చేసాడు పరమతండ్రి: అ॥కార్య 1:8, అలా యూదులనుండి సువార్త అన్యజనాంగమునకు పంపబడినది. అ॥కార్య 8:1,14, 9:31, 11:1, 13:46-48

అదే కాలంలో యషువ మెస్సీయ శిష్యుడైన తోమా ఇండియా దేశమునకు వచ్చి యషువ మెస్సీయను గూర్చి బోధించాడు, అతనికి ఈసోస్ క్రిస్టోస్, జీసస్ క్రైస్ట్, యేసు క్రీస్తు, ఈసా మస్సీ అనే నామములు తెలియవు. అపోస్తలుల బోధననుసరించి (అ॥కార్య 4:12) ఆయన యషువ మెస్సీయ నామమునే బోధించి, బాప్తీస్మమునిచ్చి ఇండియా దేశములో హతసాక్షి అయ్యాడు. ఇశ్రాయేలు దేశమునుండి ఇండియా దేశమునకు వచ్చి సువార్త ప్రకటించి హతసాక్షి అయ్యిన గొప్ప విశ్వాసవీరుడు తోమా. అపోస్తలుడైన తోమా ఇండియా దేశమునకు వచ్చింది సువార్త చెప్పడానికే గాని నేటి అమెరికా వారివలె లేక వేరే తెల్లదొరల వలె వ్యాపారం చేయడానికి కాదు. స్కూళ్లు, హాస్టల్స్, కాలేజీలు, ఆసుపత్రులు, ఆర్ఫనేజులు మొ॥నవి నడిపించడానికి అపోస్తలులు పంపబడలేదు. అవి వారు చేయలేదు. అవి సువార్తికులు/అపోస్తలులు తప్ప మిగతా విశ్వాసులు ఎవరైనా చేయవచ్చును అ॥కార్య 6:2-6, యాకోబు 1:27

ఆది అపోస్తలుల బోధ బోధించడానికి వచ్చానని చెపుతూ స్కూళ్లు నడిపేవాళ్లు అపోస్తలులా? (పరమతండ్రి చేత పంపబడినవారా?) వీరు నిజంగా పరమతండ్రి చేత పంపబడినవారా? లేక సాతానుచేత పంపబడినవారా? ఎందుకంటే సాతానుకి కూడా అపోస్తలులు ఉన్నారు. 2కొరింథీ 11:13-15. యషువ మెస్సీయ నామం వారిలో కూడా సాతాను ఉండి రోమన్ కథోలిక్ ఆత్మ ద్వారా నడిపింపబడుచున్నారు. అపోస్తలులకు పరమతండ్రి యిచ్చిన పని ఏమిటి? సువార్త ప్రకటించడం, బాప్తీస్మములివ్వడం, సమాజములు నెలకొల్పడం, ఆయన నామము నెరుగని ఇతర ప్రదేశములకు సువార్త నందించడం అంతే: మత్తయి 28:19,20, అ॥కార్య 1:8, రోమా 15:20-22. ఎవరుబడితే వాళ్లు సువార్తికులా? యషువ మెస్సీయ నామమును బోధిస్తూ స్కూలు నడిపిస్తున్న వ్యక్తికి చెప్పాను. స్కూలు నడిపించడం అనేది సాతాను పని. అది నీపని కాదు. నీవు నిజంగా పరమతండ్రిచే పిలువబడి ఇండియాకు వస్తే, స్కూలు మూసెయ్యి, లేదా యషువ మెస్సీయ నామములో మంచి వారెవరైనా ఉంటే చూసి (అ॥కార్య 6:2-3) వారికి ఇచ్చేయి. వాక్య ప్రకారం: ఆది అపోస్తలులు చేసిన ప్రకారం అలా చేసి రమ్మన్నాను. వస్తాడా? అమెరికా నుండి వచ్చింది ఇందుకేనా? ఇశ్రాయేలు దేశం నుండి వచ్చిన తోమా చేసిన పని ఏమిటి? అమెరికాదేశం నుండి వచ్చి ఈయనగారు చేస్తున్న పనియేమిటి? ఏమిటి ఆ అపోస్తలునికి ఈ అపోస్తలునికి గల తేడా?

- యషువ మెస్సీయ నామంలో పిలువబడిన అపోస్తలులకు నేటి సోదె సువార్తికులకు గల తేడా గమనించారా? నిజంగా వీళ్లందరూ పరమతండ్రిచే పిలువబడ్డారా? వీళ్లని వాక్యంతో పోల్చిచూడండి.

- అలనాటి అపోస్తలులందరూ పరమతండ్రిచే పిలువబడినప్పుడు, సర్వమూ వదిలి వచ్చారా? లేక ఉద్యోగములు చేసుకుంటూ కొందరు, ఉద్యోగానికి వి.ఆర్.ఎస్ యిచ్చి మరికొందరు, పనులు పాటులు చేసుకుంటూ ఇంకొందరు, లేక సమాజములను విడగొట్టుకొని ప్రక్కనే పల్లెసంతలా పనికిమాలిన కౌజుపిట్ట సమాజములు కట్టి పరమతండ్రి సేవ అన్నారా? అంత బ్రతకలేని వాళ్లు, ఈ సేవకి రావడం ఎందుకు? వీళ్లందరూ సోదెగాళ్లయ్యి ఉండి అపోస్తలులులా పోజులు యివ్వడం ఏమిటి? వీళ్ల బ్రతుకులో అపోస్తలుల మాదిరి వీరికి తెలుసా? విశ్వాసం అంటే ఏమిటో, విశ్వాసం మీద బ్రదకడం అంటే వీళ్లకు తెలుసా? ప్రతీ పనికిమాలినవాడూ పాస్టరేనా? ఉద్యోగం చేసుకునేవాడికిని-ఎలోహీం మీద ఆనుకుని సేవ చేసేవాడికి తేడా లేదా? ఇద్దరూ ఒకటేనా? ఉద్యోగం రిటైర్డ్ అయ్యాక వచ్చిన వాడికినీ-యవ్వనకాలం నుండీ నానా బాధలు పడుతూ సేవ చేసేవాడికినీ తేడా లేదా? వాడు-వీడు సమానమా? నానా బాధలు పడి సమాజమును కట్టినవాడికినీ-సమాజమును చీలగొట్టి సమాజమును నడిపించువాడికినీ తేడాలేదా? వాడు వీడు సమానమేనా? ఇంత నీచమైన ప్రవర్తన గలవారు ఆది అపోస్తలులలో ఉన్నారా? అపోస్తలుల బోధ బోధించడానికి వీళ్లకున్న అర్హతలు ఏమిటి? ఎవడు అపోస్తలుడో, ఎవడు దొంగ అపోస్తలుడో గ్రహింపలేని నీవు విశ్వాసివి ఏమిటి? ఉద్యోగం వదిలి సేవకు వస్తావా? రావు, రాలేవు. వస్తే బ్రతకలేవు. అలాంటప్పుడు నీవు సర్వమూ వదిలి ఆయన కొరకు జీవించే యాజకుడు ఎక్కవలసిన బలిపీఠం నీవు ఎందుకు ఎక్కుతున్నావు? యవ్వనకాలంనుండీ ఉద్యోగం చేసి సంపాదించుకొని ఆఖరికి నేటికీ పెన్షన్ మీద బ్రతికే నీవు పరమతండ్రి సేవకుడవు ఎలా అవుతావు? అపోస్తలులు నీలాగే బ్రతికారా? నీవు అసలు అపోస్తలులతో పోల్చుకోవడం ఏమిటి? నీవు బాప్తీస్మములు యివ్వడం ఏమిటి? రొట్టె-ద్రాక్షారసం పంచడం ఏమిటి? ఇదంతా అక్రమం కాదా? నీలో పశ్చాత్తాపం ఏది? ఇది నీపనికాదు అని పరిశుద్ధాత్మ నిన్ను హెచ్చరిస్తున్నా, నీవు ఎందుకు మానవు? నీ అంతరాత్మ అది తప్పు అని నిన్ను హెచ్చరిస్తున్నా ఎందుకు మారుమనస్సు పొందకున్నావు?

మొదటి శతాబ్దపు అపోస్తలులు నీవలె ఉన్నారా?సగం లోకంలోనూ సగం పరమతండ్రిలో ఉన్నారా? నిన్ను ఎవడు పిలిచాడు? పరమతండ్రి నన్ను సేవకు పిలిచాడు అని ధైర్యంగా నీవు చెప్పగలవా? అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పు:

అపోస్తలులను పరమతండ్రి ఎలా పోషించాడు? నిన్ను ఎలా పోషిస్తున్నాడు? నీవు తినే ఆహారం నిజంగా నీదా? లేక ఇతరులదా? ఒక్కసారి స్వపరీక్ష చేసుకొని చెప్పు. నీవు తినే తిండి మోసకరమైనది కాదా? నీకసలు మనస్సాక్షి అనేది ఉందా? ఉంటే పరీక్షించిచూడు.

అంతరాత్మ తప్పు అని చెపుతున్నా, పరిశుద్ధాత్మ నిన్ను గద్దిస్తున్నా, నీ బ్రతుకులో మార్పు లేక నిన్ను నీవే సమర్ధించుకుని బ్రతికే బ్రతుకు అదీ ఒక బ్రతుకేనా? పరమతండ్రి సేవకులు సవాల్‌గా జీవించారు. అంతేగాని బ్రతుకుదెరువు కోసం పనికిమాలిన అవతారాలు ఎత్తలేదు. పదవులకోసం పరమతండ్రి సేవకులపై పనికిమాలిన బురద చల్లలేదు.

- ఉద్యోగం చేసుకునే నీవు విశ్వాసిగానే ఉండు.

సమూయేలు చేయవలసిన పని సౌలు చేసి ఏమయ్యాడో చదువు......................... 1సమూ 13:8-14
యాజకత్వం కోరిన కోరహు, దాతాను, అబీరాముల గూర్చి చదువు.................... సంఖ్యా 16:1-32
తనపని కాని విషయమై పని కల్పించుకొని నాశనమైన ఉజ్జాను గూర్చి చదువు......... 2సమూ 6:6,7
రాజును గదా! అని విర్రవీగి విరజిమ్ముకున్న ఉజ్జీయాను గూర్చి చదువు................ 2దిన 26:16-19
దూడ యాజకులు వేసిన వేషాలను గూర్చి కూడా చదువు............................ 2దిన 11:14,15, 13:8-10

- ఉద్యోగం రిటైర్డ్ అయ్యిన నీవు విశ్వాసిగానే జీవించు.
- సమాజములను చీల్చి సమాజములు కట్టేనీవు సాతానుగానే, సాతాను ఏజెంట్‌గానే ఉండు. భక్తుడిలా నటించకు.
- స్కూళ్లు నడుపుకునే నీవు పరమతండ్రి సేవకుడవుగా కాక అ॥కార్య 6:3లోని వ్యక్తిగానే ఉండు. నీవు సువార్తచేయడానికి గాని, లేక బాప్తీస్మములివ్వడానికి గాని పనికిరావు. నీవు అసలు పుల్‌పిట్ ఎక్కకూడదు. నీవు పరమతండ్రి పనికి అనర్హుడవు.

-నీవు నిజంగా సేవ చేయాలనుకుంటే ఉద్యోగం తప్పనిసరిగా వదలాలి. వదులుతావా? సేవ వదులుతావా? తేల్చుకో:
-నీవు కౌజుపిట్ట సేవకుడవైతే: నీ బ్రతుకు మార్చుకోవాలి. నీవు ముందు జెక్కయ్యవలె పశ్చాత్తాపపడాలి. ఇది అంత తేలికైన విషయం కాదు. మారుమనస్సు అంటే ఏమిటో ముందు నీవు తెలుసుకోవాలి. కౌజుపిట్ట సేవకుడంటే (యిర్మీయా 17:11) బాధపడిపోవడానికి, మరి నీవు చేస్తున్నపని అదే గదా! నీవు ఎంత నటించినా పరమతండ్రి నిన్ను పిలవలేదని, వాళ్లు నీ విశ్వాసులు కారని ముందు నీవు గ్రహించాలి. పరుల సొమ్ము ఆశించిన నీవు పరమతండ్రి సేవకుడవు ఎలా అవుతావు? వాక్యం ద్వారా ఋజువుపర్చు. -నిజమైన యాజకుడనేవాడు మంచి ఏదో- చెడు ఏదో వాటి బేధమేదో చెప్పాలి. అది తెలియని వాడు యాజకుడే కాదు. తప్పును ఖండించనివాడు, తప్పుడు వాళ్లతో సహవాసం చేసేవాడు పరమతండ్రి సేవకుడు అవ్వడు. కీర్తనలు 58:1-5, 50:16-22. మోషే, సమూయేలు, యషువ మెస్సీయ, సౌలు, నెహెమ్యా మొ॥గువారు సవాళ్లు చేసినరీతిగా నీవు చేయలేకపోతే నీవసలు ఆయన సేవకుడవు కానే కావు. నీలో అసలు ఆయన బీజము లేనట్లే లెక్క. అలా సవాల్ చేసి లోకమునకును, పరమతండ్రి సమాజముల ఎదుటను నిన్ను నీవే నిర్దోషిగా కనపరచుకొనుము. లేనియెడల నీకు నరకమే గతి.

# ఆ ద్రాక్షతోటే, అతని భార్యయే, అతడే, ఆ సొమ్మే ఎందుకు కావాలి?

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

ఈ మధ్యకాలంలో నాకు ఒక జరగరాని సంఘటన జరిగింది. అది చాలా బాధకరమైనది. ఎవరికీ చెప్పుకోలేనిది. అందుకే దానిని పరమతండ్రి చేతికే అప్పగించాను. అప్పుడు నాకొక వర్తమానం పరమతండ్రి ఇచ్చాడు.

### 1. ఆ ద్రాక్షతోటే ఎందుకు కావాలి?

– ఆహాబుకి నాబోతు ద్రాక్షతోట కావలసి వచ్చింది. అది పిత్రార్జితము గనుక అతను ఇవ్వను, అమ్మను అన్నాడు. పిత్రార్జితము అమ్ముకోకూడదని ధర్మశాస్త్రం చెపుతుంది. ఇంతలో ఆహాబు భార్యయైన యెజెబేలు ప్లేన్ చేసి నాబోతును క్రూరంగా చంపించి ద్రాక్షతోటను స్వాధీనపరచుకుంది. అందుకే పరమతండ్రి యెజెబేలు విషయంలో ప్రవక్తయైన ఏలీయాను లేపి యెజెబేలుకి వర్తమానం పంపించాడు. 1రాజులు 21:1-24. ఏ ప్రదేశంలో నాబోతు రక్తం కుక్కలు నాకెనో అదే ప్రదేశమందు వారి రక్తము కుక్కలు తినివేయునని చెప్పి యెహు అనే యవ్వనస్తుని ద్వారా ప్రతీకారపు ఆత్మ పంపి యెజెబేలును పరమతండ్రి చంపించాడు 2రాజులు 9:30-37. ఎందుకు ఈమె ఇంత కఠినమైన చావు కొనితెచ్చుకుంది? ఎదుటివారి ద్రాక్షతోటను ఆశించేకదా! ఎదుటివారి సొమ్ములను, తోటలను, ఆశించు మీ బ్రతుకు కూడా ఆఖరికి ఇలాగే ఉంటుంది. జాగ్రత్త!

### 2. అతని భార్యయే ఎందుకు కావాలి?

దావీదు మహారాజుకి విస్తారమైన గొఱ్ఱెలు, గొడ్లు ఉండగా దరిద్రుని గొఱ్ఱెపిల్లని ఆశించాడు. అందుకే యుద్ధం, భార్యలు చెరపరపబడడం, బిడ్డచావడం మొ॥గు కఠినమైన బాధలకు దావీదు గురయ్యాడు. 2సమూ 12:1-23. ఎదుటివారి భార్యలను ఆశించు మీ బ్రతుకు కూడా అంతే.

### 3. అతడే ఎందుకు కావాలి?

పరమతండ్రికి తప్ప ఎవరికీ ప్రాధాన్యత యివ్వని మొర్దెకైని చూసి హామాను ఈర్ష్య చెంది బాధించాలని చూసాడు. అతని కొరకు ఉరికొయ్య తయారుచేయించాడు. ఎస్తేరు 3:2-5, 5:9, ఉరి తీయించాలని ప్రయత్నించాడు. కాని అది అతనికే ఉరి అయ్యింది. అనవసరంగా, అన్యాయంగా పరమతండ్రి బిడ్డల జోలికి వెళ్లితే మీ బ్రతుకు కూడా ఇలాగే ఉంటుంది. జాగ్రత్త.

### 4. ఆ సొమ్మే ఎందుకు కావాలి?

గెహాజీని గూర్చి మీకు తెలియనిది కాదు. ఎదుటివారి కోసమని అడుక్కుని, అది తెచ్చుకుని ఇంట్లో పెట్టుకుని దాచుకుని ఏమీ ఎరుగని వానిలా గురువు ముందుకు వచ్చాడు. గురువు ద్వారా శపించబడి అతనికినీ, అతని సంతతికినీ, సర్వకాలము అంటియుండు రోగమునకు కారకుడయ్యాడు 2రాజులు 5:22-27.

ఎవరి సొమ్ము వారికి యివ్వకుండా, ఎదుటి వారిని దోచుకునే మీ బ్రతుకు కూడా ఆఖరికి ఇలాగే ముగిసిపోతుంది. ఇలాగే రోగములతో మొత్తబడిపోతారు. మీ సంతతితో సహా నాశనం అయ్యిపోతారు. జాగ్రత్త!

ఎదుటివారి సొమ్ముల విషయంలోగాని, ఎదుటివారి కుటుంబ విషయాలలోగాని, ఎదుటివారి జీవిత విషయములోగాని ఎదుటివారి ఏ విషయములలోనైనాగాని మీరు నాటకాలు ఆడి అపహరించినా, దోచుకొనినా, వ్యభిచరించినా, దోపుడు సొమ్ముకి ఎగబడినా, మీ బ్రతుకు కూడా యెజెబేలుకి, దావీదుకి, హామానుకి, గెహాజీకి జరిగినట్లే జరుగుతుంది. యావె భయం కలిగి జీవించడం నేర్చుకోండి. లేకపోతే మీకు శిక్ష తప్పదు.

ఇది పరమతండ్రి నాకిచ్చిన వర్తమానం. నేను 28సం॥రాల నుండి ఈ సేవాపరిచర్యలో ఉన్నాను. ఛాలెంజింగ్‌గా సువార్త చేస్తూ వచ్చాను, వస్తున్నాను, భవిష్యత్తులో కూడా ఛాలెంజింగ్‌గానే ఉంటాను. నామీద, నా పరిచర్యమీద తిరుగుబాటు చేసి నన్ను అవమానపర్చిన వారెవరూ పరమతండ్రి యొక్క శిక్షనుండి తప్పించుకోలేదు. అలాగే మీరు తప్పించుకోలేరు. ఇది మీకోసమే వ్రాస్తున్నాను. మిమ్మల్ని పరమతండ్రి చేతికి అప్పగించాను. ఆయన తీర్పుకోసమే నేను ఎదురు చూస్తున్నాను.

- అబద్ధములాడి ధనము సంపాదించుకొనుట ఊపిరితో సాటి, దానిని కోరువారు మరణమును కోరుకొందురు. సామె 21:6
- బలహీనుల విమోచకుడు బలవంతుడు సామె 23:10,11
- కఠినమైన సమస్యలను పరిష్కరించువాడు కేవలం ఒక్క పరమతండ్రి మాత్రమే (సంఖ్యా 15:35, లేవీ 24:12, లూకా 18:27) గనుక ఆయనకే నా సమస్యలను అప్పగించాను.
- అయినను నేను యావె కొరకు ఎదురు చూచెదను రక్షణకర్తయగు నా ఎలోహీం కొరకు నేను కనిపెట్టుకొనియుందును. నా ఎలోహీం నా ప్రార్థన ఆలకించును, నా శత్రువా, నా మీద అతిశయింపవద్దు.
- ఆయన నావలె నరుడు కాడు. నేను ఆయనతో వ్యాజ్యెమాడజాలను. మేము కలిసి న్యాయవిమర్శకు పోలేము. మా యిద్దరి మధ్య చెయ్యి ఉంచదగిన మధ్యవర్తి మాకు లేడు. యోబు 9:32,33

# యావె, యషువ మెస్సీయ నామములలో అబద్ధ బోధకులు

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

యషువ మెస్సీయ నామమును ఉచ్చరించువారు, బోధించువారు, అందరూ యషువ మెస్సీయ వారు కారు. ఇది నమ్మడానికి బాధకరమే అయినా వాక్య వెలుగులో నగ్న సత్యము. మొదటి శతాబ్దంలో అనగా **B.C** 04 నుండి **A.D** 31 వరకూ యషువ మెస్సీయ జీవించిన కాలము $33^{1/2}$ సం॥లు. **A.D** 31 నుండి **A.D** 100 వరకూ రక్షకుని యషువ మెస్సీయ అనే పిలిచారు. ఆది అపోస్తలులు బోధించిన నామము, బాప్తీస్మములు ఇచ్చిన నామము యషువ మెస్సీయయే. రెండవ శతాబ్దమునుండి అబద్ధబోధకులు ఆయన నామమును తర్జుమా రూపంలో ఈసోస్ క్రిస్టోస్ అనీ, 13వ శతాబ్దంలో ఈసు క్రిస్ట్ అనీ, 16వ శతాబ్దంలో ఈసస్ క్రైస్ట్ అనీ, 17వ శతాబ్దంలో జీసస్ క్రైస్ట్ అనీ, 18వ శతాబ్దంలో యేసుక్రీస్తు అనీ, ఈసామస్సీ అనీ మానవులు పెట్టిన పేర్లతో సాతాను విశాల మార్గమును క్రైస్తవ్యం పేరుతో ప్రవేశపెట్టి విశ్వాసులను అగ్నిగుండానికి పంపిస్తున్నాడు. అయితే సత్యము ఎరిగామని చెప్పుకునే **"యషువ మెస్సీయ"** నామం వారు సహితం సాతాను వలలో ఉన్న సంగతి యషువ మెస్సీయ వారికి తెలియడం లేదు. అందుకే ఈ పత్రికను వ్రాయవలసివస్తుంది. మీరు చాలా జాగ్రత్తగా వాక్యమును పరిశీలిస్తేనేగాని ఈ **"బండమీద సర్పములు"** (సామెతలు 30:19,20) కనపడవు. ఇవి అన్నిటికన్నా చాలా ప్రమాదకరములైనవి. మొదటి శతాబ్దంలోనే మన రక్షకుడు యషువ మెస్సీయ, మరియు మన మెస్సీయ శిష్యులు ఇట్టి వారి విషయమై బోధించారు. ముందుగా ఈ వాక్యములు చదివి ఈ **"బండమీద సర్పములను"** తెలుసుకుందాం! మత్తయి 24:5,24; మార్కు 13:6,21,22; లూకా 21:8; యోహాను 10:1; మత్తయి 7:22; అ॥కార్య 15:1,24; 20:29,30; గలతీ 1:6-9; యాకోబు 3:1; 2పేతురు 2:1; 1యోహాను 4:1 చూపించబడిన వాక్యములలో **"అనేకులు నా పేరట వచ్చి"** అని ఉంది. అది ఏ పేరు? **యషువ మెస్సీయ** అను పేరు మాత్రమే.

-యోసేపునకు (మత్తయి 1:19-21), మరియకు (లూకా 1:26-32), సౌలునకు (అ॥కార్య 9:3-7) యావె దూత మరియు యషువ మెస్సీయ ద్వారా బయలుపరచబడిన నామము **యషువ** మాత్రమే.

గనుక **యషువ మెస్సీయ** నామముననే అనేకులు వస్తారు. ఈసోస్ క్రిస్టోస్, ఈసుక్రిస్టి, ఈసస్ క్రైస్ట్, జీసస్ క్రైస్ట్, యేసు క్రీస్తు, ఈసామస్సీ అను మానవులు పెట్టిన పేర్లలో రక్షణ లేదని (అ॥కార్య 4:12) మనకు బాగుగా తెలుసు. పైగా అట్టి నామములు ఉపయోగించువారు పరమతండ్రి సేవకులు కూడా కారని మనకు తెలుసు. గనుక మన వద్దకు వచ్చు అబద్ధబోధకులు **"యషువ మెస్సీయ నామమును"** ధరించిన వారేనని వాక్యం ద్వారా గ్రహించుచున్నాము. గనుక **యషువ మెస్సీయ** నామమును బోధించువారిలోనే అబద్ధబోధకులున్నారనునది వాక్యము వివరించుచున్న నగ్నసత్యము. గనుక ఇప్పుడు వారేలాగు ఉంటారో చూద్దాం!

మోషేకు **బయట శత్రువులు** ఐగుప్తీయులు, అమాలేకీయులు, కనానీయులు, హిత్తీయులు మొ॥గువారు. కాని **లోపల శత్రువులు** మిరియాం, అహరోను, కోరహు, దాతాను, అబీరాములు మరియు సమాజములోని మూర్ఖులు.

యషువ మెస్సీయకు **బయట శత్రువులు** శాస్త్రులు, పరిసయ్యులు, ప్రధాన యాజకులు, పిలాతు, హేరోదు మొ॥గువారు. కాని **లోపల శత్రువులు** ఇస్కరియెతు యూదా, వివేకములేని శిష్యులు.

అపోస్తలుడైన సౌలుకి **బయట శత్రువులు** సున్నతి సంబంధులైన యూదులు కాని **లోపల శత్రువులు** బర్నబా, దేమా, అలెక్సెంద్రను కంచరివాడు, పుగెల్లు, హెర్మొగెనె, హుమనైయును, ఫిలేతు మొ॥గు కపటసహోదరులు. **అదే రీతిగా యషువ మెస్సీయ నామము ధరించినవారే యషువ మెస్సీయ నామమువారికి లోపల శత్రువులు. వీళ్ల వలన కూడా మనం బాధలు అనుభవించాల్సి ఉంటుంది. కనుక వీరి విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి.**

యషువ మెస్సీయ నామమును బోధించువారంతా సత్యవంతులని అనుకున్నట్లయితే మీరు మోసపోయినట్లే: యషువ మెస్సీయ నామమును బోధించువారిలో కూడా చాలా మంది **"మోసగాళ్లు ఉన్నారు జాగ్రత్త"**. మొదటి శతాబ్దపు మెస్సీయ శిష్యుల కాలంలో కూడా ఇలాంటి మోసగాళ్లు ఉన్నారు. వాళ్లు కూడా యావె, యషువ మెస్సీయ, ఎలోహీం, అదోనై అంటూ ఆయన నామమునే ఉపయోగిస్తూ చాలా మోసపు క్రియలు చేసినట్లు, భవిష్యత్తులో కూడా చేయబోవునట్లు మనకు వాక్యం చెప్తుతుంది. ఈ అబద్ధబోధకులందరూ సత్యసమాజము (1తిమోతి 3:15) నుండే బయటకు వచ్చి కౌజుపిట్ట సమాజ (యిర్మీయా 17:11) బోధకులుగా ఉంటారు. వీళ్ల అంతరంగం పచ్చి మోసం, వీళ్లు సాతాను ఆత్మకు లోపరచబడి బయటకు వెళ్లి చెడు చెప్పుకుంటూ విశ్వాసులను పాడుచేస్తూ ఉంటారు. వీళ్ల బారిన పడిన విశ్వాసులు కూడా కౌజుపిట్ట లాంటివారే. వీళ్లని వాక్యం ఎరిగినవాళ్లు మాత్రమే గుర్తిస్తారు. వాక్యంలో దమ్ములేని వారు, వాక్యమును సరిగా ఎరుగనివారు, ముఖ్యంగా పరిశుద్ధాత్మలేని వారు, వీరి ద్వారా మోసపోతారు. గనుక విశ్వాసులైన మీరు ఇలాంటి మోసగాళ్ల ద్వారా మోసపోకుండునట్లు ఈ పత్రిక మీ కొరకు వ్రాయుచున్నాము. గమనించండి, **సర్వలోకమును మోసపుచ్చుచున్న సాతాను యషువ మెస్సీయ నామం వారి ద్వారా యషువ మెస్సీయ నామం వారిని ఎలా మోసం చేస్తున్నాడో గమనించండి.**

**1. మొదటి రకం మోసగాళ్లు :** పరమతండ్రి మోషేను నాయకునిగా ఏర్పాటుచేసుకొని, ఇశ్రాయేలు జనాంగాన్ని నడిపిస్తూ వస్తున్నాడు. ఐగుప్తు నుండి కనాను వరకు వీళ్ల ప్రయాణం చేయవలసిఉంది. ఈలోగా సాతాను కోరహు, దాతాను, అబీరాము, ఓనును ప్రేరేపించి పరమతండ్రియైన యావె సమాజమునుండి ఒక దుష్ట సమాజాన్ని బయటకు తీసుకువచ్చింది. 250మంది సాతానుకు వశమై మోషేకు ఎదురుగా నిలబడ్డారు. వాళ్లు చెప్పిన మాటలు చూడండి: సంఖ్యా 16:3

మీతో మాకు పనిలేదు........................................................ సంఖ్యా 16:3
ఈ సర్వసమాజములోని ప్రతివాడును పరిశుద్ధుడే.......................... సంఖ్యా 16:3
యావె సమాజముమీద మీరు అని హెచ్చించుకుంటున్నారు.................. సంఖ్యా 16:3
వీరు యాజకత్వం కోరుతున్నారు............................................ సంఖ్యా 16:10
యావెకు విరోధముగా పోగైయున్నారు...................................... సంఖ్యా 16:11
సిటింగ్‌కు రాము అన్నారు.................................................... సంఖ్యా 16:13
మోషేపై నేరం మోపుతున్నారు.............................................. సంఖ్యా 16:13
మోషే అధికారం చెలాయిస్తున్నాడన్నారు.................................... సంఖ్యా 16:13
పాలు తేనెలు ప్రవహించుదేశమునకు తీసుకెళ్లలేదని అన్నారు................ సంఖ్యా 16:14
పొలములు, ద్రాక్షతోటలు వీరికి కావాలని అడిగారు............. సంఖ్యా 16:14
సమాజమును ప్రోగుచేసి విరోధంగా నిలబడ్డారు.................. సంఖ్యా 16:19

అయితే మన పరమతండ్రి వారికి ఉపయోగించిన మాటలు చూడండి; చదవండి. సంఖ్యా 16:20,23,24,26. వారు యావె యొక్క సమాజములో ఉండకుండ నశించిరి సంఖ్యా 16:30 అని వ్రాయబడింది. ఈ దుష్టులను సంఖ్యా 16:26 రహస్యంగా ప్రేమించిన ద్విమనస్కులైన ఇశ్రాయేలీయులను కూడా యావె కఠినంగా శిక్షించాడు. సంఖ్యా 16:41-50. ఇలాంటి దుష్టులు నేడు యావె, యషువ మెస్సీయ సమాజములలో కూడా ఉన్నారు. **"మోసగాళ్లున్నారు జాగ్రత్త"**

**2. రెండవ రకం మోసగాళ్లు:** పరమతండ్రి నాయకుడైన మోషే సీనాయి పర్వతం మీదికి వెళ్లి, తిరిగి వచ్చేసమయానికి ప్రజలు (విశ్వాసులు) అహరోను ద్వారా బంగారు దూడను తయారుచేయించుటకు బంగారమునే కానుకలుగా యిచ్చి, బంగారు దూడను తయారు చేయించి దానినే 'యావె' అన్నారు. ఇది ప్రజలు (అంటే విశ్వాసులు) తయారుచేసిన పాపపు సమాజపు పాపపు దూడ.. పాపపు విశ్వాసులు కట్టిన పాపపుబలిపీఠం. ఆత్మజ్ఞానం ఎరుగని అహరోను వీరికి బెసోరా (సువార్త) వర్కర్. ఈ అహరోను ప్రజల ద్వారా ప్రేరేపించబడి యాజకుడయ్యాడేగాని పరమతండ్రి పిలుపువలన కాదు. ఇతడు పరమతండ్రిని అడుగకుండానే, మోషే సంగతి ఏమిటో తెలుసుకోకుండానే, కేవలం ప్రజలు/విశ్వాసులు ప్రేరేపించగా వారి దగ్గర కానుకలు తీసికొని కౌజుపిట్ట సమాజయాజకుడు అయ్యాడు. పిచ్చి అహరోను ప్రజలు కోరగానే మోషే అంతటివాడిని అయ్యిపోతానని కలలుగని పనికిమాలినవాడు అయ్యాడు. మోషేతో మాట్లాడినట్లు పరమతండ్రి ఎప్పుడైనా అహరోనుతో మాట్లాడాడా? చదవండి సంఖ్యా 12:1-16.

- ఈ తప్పుడు సమాజమునకు కారకులు ప్రజలు (విశ్వాసులు)............ నిర్గమ 32:1-6
- దూడను తయారు చేయడానికి కానుకలు ఇచ్చినది ప్రజలు (విశ్వాసులు).. నిర్గమ 32:2
- బలిపీఠం కట్టింది దూడయాజకుడైన అహరోను.......................... నిర్గమ 32:5
- దూడను యావె అన్నవాడు అహరోను.................................... నిర్గమ 32:5
- దూడకు పండుగచేస్తూ యావె పండుగ అన్నవాడు అహరోను............. నిర్గమ 32:5
- తినడానికి, త్రాగడానికి, ఆడటానికి ఇష్టపడింది ప్రజలు/విశ్వాసులు....... నిర్గమ 32:6

అయితే పరమతండ్రి, యావె సేవకుడైన మోషే వీళ్లను గూర్చి ఏమన్నారో చూడండి చదవండి.

- చెడిపోయిన ప్రజలు.......................................................నిర్గమ 32:7
- త్రోవ నుండి తొలగిపోయినవారు.......................................... నిర్గమ 32:8
- దూడను యావె అంటున్నవారు............................................ నిర్గమ 32:8
- లోబడనొల్లని ప్రజలు.....................................................నిర్గమ 32:9
- పెద్ద పెద్దగా కేకలు వేసే ప్రజలు.......................................... నిర్గమ 32:17
- అపజయధ్వని చేయుచున్నవారు............................................ నిర్గమ 32:18
- సంగీత ధ్వని (సి.డి క్యాసెట్) చేయుచున్నవారు........................... నిర్గమ 32:18
- డ్యాన్సులు, ఆటలు, విందులు, వినోదాలు చేయువారు..................... నిర్గమ 32:19
- గొప్ప పాపము చేసినవారు..................................................నిర్గమ 32:31
- బాధలకు గురిఅయినవారు..................................................నిర్గమ 32:35

దూడయాజకుడైన అహరోను సమాధానం చూడండి. నిర్గమ 32:21-24

బాబోయ్, నాకేమి తెలియదు, నేనేమి ఎరుగను వీళ్లందరూ నన్ను ఇలాగునచేయి, ఆలాగునచేయి అని అంటే వాళ్లు సొమ్ములు (బంగారం) తీసికొని అలా చేస్తున్నానే గాని, నాకేమి తెలియదు. ఈ ప్రజలు దుర్మార్గులే అని నాకు తెలుసు. కాని ఏమి చెయ్యను? వీళ్లు చెప్పినట్లే చేస్తున్నానని తప్పించుకున్నాడు. అహరోనును తక్కువ అంచనావేయకండి. ఇక మోషే రాడు, పరమతండ్రితో మనకు పనిలేదు, ప్రజలు చక్కగా కోరుకున్నారు. కానుకలు (బంగారం) బాగా ఇస్తున్నారు. మనం ఆడిందే ఆట, పాడిందే పాట అనుకున్నాడు. ప్రజల్ని/విశ్వాసులను విచ్చలిడిగా తిరగడానికి వదిలేసాడు. నిర్గమ 32:25. ఈ పని చేయడం వలన ప్రజలలో ఎగతాళి కలుగుతుందేమోనని ఆలోచించలేదు. విచ్చలవిడిగా విశ్వాసులను వదిలేసి, ఇతను పబ్బం ఇతను గడుపుకుంటున్నాడు. నిర్గమ 32:25. గనుక కౌజుపిట్ట సమాజాలు నడిపేవారి బ్రతుకు ఆఖరికి ఈ విధంగానే ఉంటుంది.

**3. మూడవ రకం మోసగాళ్లు:** పరమతండ్రి సమాజము యెరూషలేములో ఉండగా కౌజుపిట్ట బోధకుడొకడు దానులోను-బేతేలులోను రెండు కౌజుపిట్ట సమాజములను నిర్మించి ప్రతీ పనికిమాలినవానిని యాజకులుగా చేసేసి ప్రజల్ని అసలైన పరమతండ్రి మందిరానికి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న మూర్ఖుడు యరోబాము. చదవండి 1రాజులు 12:26-33. ఈ డూప్లికేట్ యరోబాముయొక్క మోసమును గ్రహించండి.

- ప్రజలు/విశ్వాసులు అసలైనవారియొద్దకు చేరిపోతారేమోనని భయపడుచూ కుట్ర ఆలోచనలు ఆలోచిస్తున్నాడు..................................1రాజులు 12:26
- అసలైన మందిరానికి వెళ్లనివ్వకుండా దొంగమందిరాలు కట్టి, అందులో రెండు దూడలను పెట్టి, దూడలనే యావె అంటున్నాడు............................. 1రాజులు 12:27-29
- ప్రజలకు ఎంతో మేలుచేస్తున్నట్లు నటిస్తున్నాడు................................ 1రాజులు 12:28
- ప్రజలు యావెకు/దూడకు తేడా తెలియని అవివేకులు.............................. 1రాజులు 12:30
- తప్పుడు బలిపీఠములు కట్టిన మూర్ఖుడు 1రాజులు 12:29
- పరమతండ్రితో పిలవబడని యాజకులతో సేవ అంటున్నాడు........................ 1రాజులు 12:31
- సాధారణమైన వారిని అంటే పనికిమాలినవారిని సేవకులుగా చేస్తున్నాడు........... 1రాజులు 12:31
- పరమతండ్రి పండుగలను కాపీ చేస్తున్నాడు........................................ 1రాజులు 12:32
- తనంతట తానే బలిపీఠం కూడా ఎక్కేస్తున్నాడు..................................... 1రాజులు 12:33

- నిజమైన యావె సేవకులపై రౌద్రం చూపుతున్నాడు................................ 1రాజులు 13:4
- నిజమైన యావె సేవకుని ఎదిరించి శిక్ష రప్పించుకుంటున్నాడు...................... 1రాజులు 13:5
- నిజమైన యావె సేవకునితో మోసకరంగా మాట్లాడుచున్నాడు...................... 1రాజులు 13:7
- నిజమైన యావె సేవకుని మోసగిస్తున్న సీనియర్ మోసగాడిని కూడా చూడండి....... 1రాజులు 13:11-32
- పశ్చాత్తాపం లేని మూర్ఖుడు ఇతను. శిక్ష అనుభవించినా బుద్ధిరాలేదు ఇతనికి....... 1రాజులు 13:33
- తన స్వంత ఇష్టాన్నే నెరవేర్చుకుంటున్నాడు.......................................... 1రాజులు 13:33
- ఒక ప్రక్క యావె భయం కలిగి ఉంటూ, మరొక ప్రక్క మోసకరంగా ప్రవర్తిస్తున్నాడు 1రాజులు 14:1-4
- పరమతండ్రి దీవించిన విధానాన్ని మర్చిపోయిన విశ్వాసఘాతకుడు................ 1రాజులు 14:7-11
- శిక్షకు గురిఅయిన మోసగాడు........................................................ 1రాజులు 14:10

**4. నాలుగవ రకం మోసగాళ్లు:** గిద్యోను అనే ఇతను ఎంతో చక్కగా పరమతండ్రిని గూర్చి మాట్లాడుచూ (న్యాయాధి 8:23) ప్రజల/విశ్వాసుల నాడిని గ్రహించి సొమ్ములు, పోగులు చాలా చక్కగా వసూలు చేసి యాజకుల వద్ద ఉండే ఏఫోదు లాంటి దానిని ఒకదానిని తయారు చేసి తన పట్టణమైన ఒఫ్రాలో ఉంచాడు. ఇశ్రాయేలీయులందరూ (కౌజుపిట్ట విశ్వాసులందరూ) అక్కడికి వెళ్లి వ్యభిచారులైరట (న్యాయాధి 8:27) ఇది శారీరక వ్యభిచారం కాదండి. భక్తిరూపంలో జరిగిన సాతాను వ్యభిచారం. ఇలాంటి వ్యభిచారం చేయించాడు గనుకనే అది గిద్యోనుకును అతని ఇంటివారికిని ఉరి అయ్యింది. న్యాయాధి 8:27. ఇశ్రాయేలీయులు (విశ్వాసులు) సరియైనవారు అనుకోకండి. ఎవడిమీద మోజువుంటే వాడికి డబ్బులు, పోగులు ఎంతో సంతోషంగా ఇస్తారు (న్యాయాధి 8:24,25). అహరోను దూడను తయారుచేసినప్పుడు బంగారం ఇవ్వలేదా? (నిర్గమ 30:2-4)అబీమెలెకు రక్తసంబంధుల దగ్గరకు వెళ్లి నేను మీ రక్తసంబంధిని అనగానే అతని పక్షమున వారు తిరగలేదా? (న్యాయాధి 9:1-3). కనబడిన ప్రతీవారికీ వీరు అర్పణలు చెల్లించలేదా? (యిర్మీయా 50:7)

ఇలా వ్రాసుకుంటూ వెళ్తే పేజీలు సరిపోవు. ఇలాంటి మనస్తత్వం కలిగిన మోసగాళ్లు **“యావె, యషువ మెస్సీయ”** అంటూ మన మధ్య ఉన్నారు. వీళ్ల సమాజాలలో రాజకీయములు చేసి, పరమతండ్రి చిత్తమేదో ఎరుగకుండా పరమతండ్రి సేవకులపై తిరుగుబాటు చేస్తూ సమాజములను విడగొట్టి కౌజుపిట్ట సమాజములు కట్టి పిలుపులేకపోయినా, ఏర్పాటు లేకపోయినా పెద్ద ఆటుగాళ్లము, పోటుగాళ్లము అంటూ పనికిమాలినవాళ్లను అంటే కనీసం బైబిల్ పరిజ్ఞానంలేని వాళ్లను పెద్దలుగా పెట్టి (వీళ్లు పెద్దలు కాదు, సమాజములను చెరిపే గుంటనక్కలు) నాటకాలు ఆడుచూ సర్వసత్య సువార్తకు అడ్డువస్తున్నారు. పరమతండ్రి సేవకులు యావె నామమును ఉచ్చరిస్తుండగా, ఈ అబద్ధబోధకులు కూడా యావె నామమునే ఉచ్చరిస్తున్నారు. యావె నామములోనే అబద్ధ ప్రవచనములు చెప్పుచున్నారు గనుక ఎవరు సత్యవంతులు అనేది పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసులు/ప్రజలు గ్రహించవలసి ఉన్నది. గనుక ఇట్టి మోసగాళ్ల విషయమై సత్యసంబంధులైన విశ్వాసులు అప్రమత్తంగా ఉండవలసినదిగా కోరుచున్నాము.

| నిజమైన యషువ మెస్సీయ నామము వారు | యషువ మెస్సీయ నామములో అబద్ధబోధకులు |
|---|---|
| 1. సర్వమూ వదిలి ఆయనను వెంబడించారు....మార్కు 10:28 | 1. ఎవరినీ వదలకుండా ఆయనను వెంబడిస్తున్నాము అనే దొంగలు |
| 2. యషువయే మెస్సీయ అని బోధించారు.......అ॥కార్య 9:22 | 2. యషువ మెస్సీయ కాదు, యావె కాదు అని బోధిస్తున్నారు |
| 3. యషువ మెస్సీయ నామములో బాప్తీస్మములు ఇచ్చారు అ॥కార్య 2:38, 8:12, 10:48, 19:3-6, 22:16 | 3. నిజమైన బాప్తీస్మం పొందినవారికి తిరిగి బాప్తీస్మములిచ్చు తప్పుడు బోధకులు |
| 4. అన్యులకు సున్నతి అవసరం లేదని బోధించారు అ॥కార్య 15:19-24, 21:21, గలతీ 2:37 | 4. సున్నతులు పొందుతారు, చేయిస్తుంటారు, మెస్సీయ శిష్యుల కాలంలో అబద్ధబోధకులు వీరే...............అ॥కార్య 15:1 |
| 5. సమాజములను బలపర్చడానికి పత్రికలు వ్రాసి పంపారు అ॥కార్య 15:19-32 | 5. సమాజములను చెరపడానికి బోధకులపై చెడు పత్రికలు వ్రాసి పంపువారు.........................అ॥కార్య 28:21 |
| 6. సమాజముల దూతలు, మెస్సీయ మహిమ, జతపనివారునై యున్నారు...................................2కొరింథీ 8:23 | 6. సమాజాలలో క్రూరమైన తోడేళ్లు, వంకరమాటలు పలుకు పనికిమాలినవారు.....................అ॥కార్య 20:29,30 |
| 7. సత్యసువార్తను ప్రకటించువారు...........గలతీ 1:8,9,11 | 7. భిన్నమైన సువార్తను ప్రకటించువారు. మెస్సీయ సువార్తను చెరుపుచూ కలవరపరచువారు...................గలతీ 1:6 |
| 8. సహోదరులు, స్నేహితులు మత్తయి 23:8, యోహాను 15:14,15 | 8. కపటసహోదరులు, మోసగాండ్రైన పనివారు గలతీ 2:4,5, 2కొరింథీ 11:13-15 |
| 9. స్వతంత్రులుగా చేయువారు యోహాను 8:32, గలతీ 5:1,13 | 9. బానిసత్వమునకు దాసత్వమునకు త్రోయువారు గలతీ 5:1 |
| 10. విశ్వాసులను బలపరచువారు..............అ॥కార్య 14:22 | 10. విశ్వాసులను కలవరపరచువారు...........అ॥కార్య 15:24 |
| 11. సత్యసమాజములు స్థాపించువారు మత్తయి 16:8, 1తిమోతి 3:15 | 11. కౌజుపిట్ట సంఘములు, తప్పుడు బలిపీఠములు కట్టువారు యిర్మీయా 17:11, యెహోషువ 22:19-20, 1రాజులు 12:26-31 |
| 12. సువార్త చెప్పి విశ్వసులను సంపాదించువారు అ॥కార్య 2:37-42 | 12. చెడు చెప్పుకుంటూ విశ్వాసులను దోచుకొనువారు. యోహాను 10:1, అ॥కార్య 20:29,30 |
| 13. లోకమునకు బాహాటముగా బోధించువారు. యోహాను 18:20 | 13. రహస్యబోధలు, దొంగబోధలు చేయువారు...యూదా 1:4 |
| 14. ప్రాణములను పరమతండ్రి కొరకు అర్పించగలవారు మత్తయి 10:34-39, అ॥కార్య 25:11, హెబ్రీ 11:3-49 ప్రకటన 12:11 | 14. ఎదుటి వారి ప్రాణములు తీయువారు, ఎదుటివారి ప్రాణములు కోరువారు. మత్తయి 27:22-26, యోహాను 16:1-2, అ॥కార్య 7:54-60;12:1,2;23:12 |
| 15. సవ్యమైన మాటలు పలుకు నోరు కలిగియుందురు యోహాను 18:38, గలతీ 4:16 | 15. పనికిమాలిన మాటలు, బండబూతులు పలుకునోరు కలిగి యుందురు ప్రకటన 13:5,6 |
| 16. పరిశుద్ధాత్మ మీద ఆనుకొని సేవచేస్తూ ఉంటారు అ॥కార్య 8:29, 16:6-10 | 16. స్వంత ఉద్ధేశ్యాలు, వాళ్లు చెయ్యాలనుకున్నట్లుగా చేస్తూ ఉంటారు. యెషయా 30:1-3 |
| 17. పరమతండ్రి ఆత్మప్రేరేపణతో ప్రసంగాలు చేస్తూ ఉంటారు అ॥కార్య 17:16-34 | 17. కాపీబోధ (యిర్మీయా 23:30) చేస్తూ ఉంటారు. అపోస్తలులను అనుకరిస్తూ నటిస్తారు. అ॥కార్య 19:11-16 |
| 18. శేషజనమును రక్షిస్తారు అ॥కార్య 13:48 | 18. అందరినీ ప్రోగుచేసుకుంటూ ఉంటారు అ॥కార్య 17:13 |
| 19. యవ్వనకాలమందే సేవకు వస్తారు. సంఖ్యా 4:3,23,30 39,43, ది॥వా 3:27, లూకా 3:23 | 19. సంఘాలలో గొడవలు పెట్టుకొని వచ్చి పాస్టర్లలా అవతారాలు ఎత్తుతూ వుంటారు |
| 20. కడవరకూ నమ్మకముగా జీవిస్తారు. విశ్వాసమును కాపాడు కుంటారు. యోహాను 19:30, 2తిమోతి 4:7,8 | 20. మధ్యలో వేరైపోతారు (అ॥కార్య 15:39 లోకంలో కలిసిపోతారు (2తిమోతి 4:10) విశ్వాసభ్రష్టులై పోతారు (2తిమోతి 2:18) |
| 21. కొన్ని కొన్ని సార్లు శోధనలలో తొలగిపోయినా పశ్చాత్తాపపడి తిరిగి మరళా వస్తారు. యోహాను 21:3-23, మత్తయి 4:18-22 | 21. వీళ్లు తిరిగిరారు, నూతనపర్చబడరు, విశ్వాసులను సహితము పశ్చాత్తాపపడనివ్వరు. 2తిమోతి 4:10, హెబ్రీ 6:4-8 |
| 22. వీరు గోధుమగింజలు. యోహాను 12:24,30 | 22. వీరు గోధుమల మధ్య గురుగులు. మత్తయి 13:24-30,41,48,49 |
| 23. వీరు అపోస్తలులు అనగా పరమతండ్రిచే పంపబడినవారు లూకా 9:16, 10:1-12, మత్తయి 28:18-20 అ॥కార్య 1:8, 13:46 | 23. వీరు దొంగ అపోస్తలులు, మోసగాండ్రైన పనివారు, పిలుపు లేకుండా పరమతండ్రి పంపకుండా వచ్చినవారు. 2కొరింథీ 11:13-15 |
| 24. తప్పుడు వాళ్లలా కనిపించే మంచివారు. 2కొరింథీ 6:3-10 | 24. ఎంతో మంచిగా కనిపించే తప్పుడువాళ్లు (సాతాను సమాధానకర్తగా కనిపిస్తాడు కాని వాడు ఒక అల్లరికి కర్త) |
| 25. వెలివేయువారిని సమకూర్చువారు. యోహాను 9:34-41 యెషయా 56:8 | 25. సమకూర్చవలసినవారిని వెలివేయువారు. 3యోహాను 9-11 |
| 26. పోరాటయోధులు హెబ్రీ 12:4, యూదా 1:3 | 26. శాంతిదూతలులా వేషం వేస్తారు (యిర్మీయా 8:11,12) **“సమాధానపు వాక్కు”**లు ప్రకటించు అల్లరి జనాంగం. |
| 27. పరమతండ్రి మందిరమునకు విశ్వాసులను పంపువారు 1కొరింథీ 14:26-33 | 27. పరమతండ్రి మందిరానికి విశ్వాసులను వెళ్లనివ్వరు 1రాజులు 12:26-31 సాతానుమందిరాల్లో బంధించువారు |
| 28. ఏకాత్మ, ఏకహృదయం కలిగి ఉంటారు. దానినే బోధిస్తారు అ॥కార్య 4:32, 2కొరింథీ 12:18, ఫిలిప్పీ 3:1,2 | 28. భిన్నాభిప్రాయములు కలిగిఉంటారు. వీళ్లు అడుగుపెట్టారంటే చాలు సమాజములు, విశ్వాసులు ముక్కచెక్కలైపోతారు భ్రష్టులైపోతారు |
| 29. కలిసి ఉండాలని కోరుకుంటారు యోహాను 17వ అధ్యాయం | 29. విడిపోవాలని తలస్తారు, మనుష్యులను విడగొట్టేస్తారు |
| 30. గురువుకోసం ప్రాణం పెట్టేవారిగా తయారవుతారు. ప్రాణాలు కూడా అర్పిస్తారు (యషువ మెస్సీయ శిష్యులు) | 30. గురువునే డబ్బుకోసం అమ్మివేసుకుంటారు. గురుద్రోహులుగా ముద్రపడిపోతారు (ఇస్కరియోతు యూదా) |
| 31. ఆయన గొఱ్ఱెలుగా ఉండి ఆయన స్వరమునే వింటారు. అన్యులను వెంబడించరు. అన్యుని స్వరము వారు వినరు. (దారిలో ఉన్న విశ్వాసులు అనే గొఱ్ఱెలు) యోహాను 10:2-6 | 31. త్రోవ తప్పిన గొఱ్ఱెలుగా ఉండి, ఇష్టానుసారముగా పోయి ప్రతీవాడిచేత భక్షించబడి, నాశనమైపోతారు (దారితప్పిన విశ్వాసులు అనే గొఱ్ఱెలు. యిర్మీయా 50:6,7) |
| 32. పండుగల తేదీలు ఖచ్చితంగా పాటిస్తారు. లేవీ 23:4-44 | 32. తప్పుడు తేదీలతో పౌర్ణమిలు చూస్తూ చేస్తారు |
| 33. ఆమేన్ అని పలుకుతారు | 33. ఆమేన్ అని అనరు |
| 34. స్త్రీ బోధకులు లేరు | 34. స్త్రీలను బోధకులుగా ఉండనిస్తారు |
| 35. యౌవనకాలంలో సేవకు వస్తారు | 35. ఉద్యోగం చేస్తూ, ఉద్యోగం రిటైరై సేవ అంటారు |
| 36. యషువయే బలి అని నమ్ముతారు | 36. గొఱ్ఱెలను మేకలను బలి ఇస్తూ భుజిస్తారు |
| 37. ఏల్, ఎలోహీం అనే పదములు పలుకుతారు | 37. ఏల్, ఎలోహీం అనే పదములు వాడరు |
| 38. షబ్బాత్ ను ఆచరిస్తారు | 38. లూనార్ షబ్బాత్ అంటూ షబ్బాత్‌నే ధిక్కరిస్తారు |
| 39. యావె, యషువ మెస్సీయ అని అంటారు | 39. యహ్వే, యహ్వా/య:వ:/ యెషువ అంటూ తండ్రి నామాన్ని వక్రీకరిస్తారు |
| 40. పండుగలు అన్ని ప్రదేశాలలో చేస్తారు | 40. ఒకే ప్రదేశంలో చేయాలని చెప్తారు |
| 41. అపోస్తలులు, ప్రవక్తలు సువార్తికులు కాపరులు ఉపదేశకులు అనే ఐదు పరిచర్యలు కలిగి ఉంటారు | 41. నేనే నాయకుడనని, నేనే ప్రవక్తనని ప్రగల్భాలు పలుకుతారు |
| 42. ఇతరులకు మాట్లాడే అవకాశం ఇస్తారు | 42. ఇతరులను వారి సమాజమందిరాలలో మాట్లాడనివ్వరు |
| 43. సున్నతితో సంబంధం లేని బోధ చేస్తారు | 43. సున్నతి తప్పనిసరి అని సాతాను బోధ చేస్తుంటారు |
| 44. యషువ మెస్సీయ నామములో ముంచి బాప్తీస్మములిస్తారు | 44. యావె, యషువ అంటూ ద్విత్వనామములలో బాప్తీస్మములిస్తారు |
| 45. కేవలం సువార్తచేస్తూ వాక్యమును మాత్రమే బోధిస్తారు | 45. స్కూళ్లు, ఆసుపత్రులు, కాలేజీలు, నడుపుకుంటూ సేవకులము అంటారు |
| 46. సువార్త చేసి విశ్వాసులను సంపాదిస్తారు | 46. కౌజుపిట్ట విశ్వాసులను సంపాదిస్తారు. వాటినే పొదుగుతూ జీవిస్తారు |
| 47. పరిశుద్ధ గ్రంథ ఆధారములను చూపిస్తూ బోధిస్తారు | 47. పరిశుద్ధ గ్రంథ ఆధారములు ఉండవు, చూపించలేరు. |
| 48. దశమభాగములు కానుకలు తీసుకుంటారు | 48. విశ్వాసుల ఇళ్లు పొలాలు వాహనములు మొ॥నవి అన్నీ దోచేస్తారు |
| 49. గౌరవంగా పిలుస్తూ సత్ప్రవర్తన కలిగిఉంటారు | 49. ఏరా, ఒరేయ్ అంటూ విశ్వాసులను పిలుస్తారు |
| 50. ఆత్మసంబంధమునకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు | 50. శరీర సంబంధులైన వారినే ప్రేమిస్తారు |
| 51. సహాయం కోసం పరమతండ్రికి ఎదురు చూస్తారు | 51. సహాయంకోసం ఐగుప్తును ఆశ్రయించి అడుక్కుంటారు |
| 52. వీరి మాటలు, పని ఒకేరకంగా ఉంటాయి | 52. వీరి మాటలకు పనులకు సంబంధం ఉండదు |
| 53. సమాజమునకు మాదిరిగా ఉంటారు | 53. సమాజమునకు మోనార్క్‌గా ఉంటారు |
| 54. అధికారంగా బోధిస్తారు | 54. దబాయింపునే అధికారంగా చూపిస్తూ ఉంటారు |
| 55. ధైర్యంగా దేన్నైనా ఎదుర్కుంటారు | 55. పారిపోయే పిరికిరకాలు |
| 56. సహోదరభావంతో మెలుగుతారు | 56. విశ్వాసులతో వ్యభిచార సంబంధాలు పెట్టుకుంటారు. |
| 57. ఏకపత్నీవ్రతులై ఉంటారు | 57. ఇద్దరేసి, ముగ్గరేసి భార్యలను కలిగివుంటారు |
| 58. బోధకుడే పుల్‌పిట్ ఎక్కి బోధిస్తాడు | 58. ప్రతి పనికిమాలినవాడు పుల్‌పిట్ ఎక్కేసి బోధిస్తూ ఉంటాడు |
| 59. ఆత్మజ్ఞానం కలిగి జీవిస్తారు | 59. అంతా అక్షరజ్ఞానమే గాని ఆత్మజ్ఞానం ఉండదు |
| 60. పెంతెకోస్తు పండుగ కరెక్టుగా చేస్తారు | 60. ఎప్పుడూ సీవాన్ 6 అని తప్పుగా చేస్తారు |
| 61. పరమతండ్రి చెప్పినట్లు చేస్తారు | 61. పరమతండ్రి కొరకని చేస్తారు |
| 62. పరిశుద్ధాత్మ నడిపింపు కలిగి ఉంటారు | 62. అంతా స్వంత నడిపింపుతో నడుస్తారు |
| 63. పరమతండ్రిచే పోషింపబడతారు | 63. కూలికి-జీతానికి కుదిరి పోషించబడతారు |
| 64. అవసరమైతే ఒంటరిగా ఉంటారు | 64. కమిటీలను కలిగి ఉంటారు |
| 65. మోమాటం, ముఖస్తుతిలేని మాటలు మాట్లాడతారు | 65. అన్నీ దొంగమాటలు, మాయమాటలే చెప్తూ ఉంటారు |

# పాఠకులకు బ్రదర్ ఐజక్ గారి పర్సనల్ లెటర్

ప్రియ పాఠకులకు షలోం!

గత $2^{1/2}$ సం॥ల నుండి సాతాను మన పరిచర్య విషయంలో చాలా ఒడుదుడుకులు తీసుకొచ్చింది. దెబ్బ మీద దెబ్బ, నష్టం మీద నష్టం కలుగజేస్తూ వచ్చింది. పరమతండ్రి యొక్క అపారమైన కృపనుబట్టి అన్ని రంగాలుగాను కోలుకోవడం జరిగింది. సాతానుని, సాతాను అనుచరులను బంధించడం కూడా జరిగింది. దెబ్బ మీద దెబ్బ, నష్టం మీద నష్టం కలిగించడం సాతాను పని (యోబు1:13-19, ఆమోసు 5:19) అని విశ్వాసవీరులందరికీ తెలిసినదే; అయితే సాతాను మాపట్ల శత్రువులతో కాకుండా సహకారులతో, చెలికాళ్లతో, పరిచయస్తులతో (కీర్తనలు 55:12-14) కొట్టింది. స్నేహితులు (యిర్మీయా 20:10) పడగొట్టాలని, పడిపోతే చూసి ఆనందించాలని చూసారు. సహోదరులు (యిర్మీయా 9:4,5) తంత్రగొట్టులై మా కొంపముంచడానికి చాలా ప్రయత్నాలు చేసారు. నేను సువార్త ప్రకటించి సత్యము బోధించి సత్యమైన బాప్తీస్మములిచ్చి నా బంధుమిత్రులకన్నా, రక్తసంబంధులకన్నా ఎక్కువగా వారిని ప్రేమించి వారి కొరకే నా జీవితాన్ని హెచ్చిస్తే, వారే నాకు నరకం అంటే ఏమిటో చూపించారు. ఎవరిని నమ్మితే వారే మోసకరంగా నాపట్ల, నా కుటుంబం పట్ల ప్రవర్తించారు. మానసిక, పైచాచిక బాధలుకి గురిచేసారు. అయినా వీటన్నిటినీ పరమతండ్రియొక్క అపారమైన కృపను బట్టి జయించగలిగి సువార్త పరిచర్యను పడిపోకుండా కాపాడగలిగాను. మన అన్నము తిని మనకే ఉరి ఒడ్డే రకాలు (ఓబద్యా 1:7) మనతో సమాధానంగానే ఉంటూ మనల్ని మోసపుచ్చే రకాలు గల మనుష్యులుండటం చాలా విచిత్రమనిపించింది. మన ద్వారా మేలు పొంది మనకి కీడు చెయ్యడం అంటే ఎంత గొప్ప వారి మధ్య నేనున్నానా! అని ఆశ్చర్యం వేసింది.

-ఏది ఏమైనా పరమతండ్రి మాపట్ల తన అపారమైన కరుణను చూపించి, మమ్ములను పైకి లేవనెత్తాడు. సువార్త విషయంలో నేను ముందు ఎలాగైతే ఉన్నానో అంతకన్నా ఎక్కువగా కఠినంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈ కష్టకాలంలో సహోదరులను, శరీర సంబంధులను, రక్తసంబంధులను, విశ్వాసులను, బోధకులను వారి మనస్తత్వాలను అన్నింటినీ చాలా క్షుణ్ణంగా చూసాను, చదివాను. మనుష్యులు ఇలా ఉంటారా! అనిపించింది.

కాని ఇదే కష్ట సమయంలో నా కొరకు, మా కొరకు, మా కుటుంబం కొరకు, సువార్త కొరకు నిలబడి సహాయపడిన సహోదర సహోదరీలను చూసాను. వారికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనే. వారు నా పట్ల చూపిన ప్రేమ, సహకారం మరువలేనిది. చాలామంది మా కొరకు బహు భారంగా ప్రార్థన చేసారు. వారందరికీ నా హృదయపూర్వక వందనములు.

నా భార్య, నా పిల్లలు అనుభవించిన నరక బాధ పగవాడికి కూడా ఉండకూడదని ప్రార్థిస్తున్నాను. నేనైతే చిన్నతనం నుండీ బాధలు అనుభవించిన వ్యక్తిని గనుక నాకు ఇవేమీ పెద్దవిగా అనిపించలేదు గాని నా భార్య, నా పిల్లలు చాలా మానసిక బాధలను అనుభవించారు. మా కుటుంబాన్ని సర్వనాశనం చేయడానికి సాతాను ప్లేన్ చేసింది. దానికి విశ్వాసులు సహకరించడం చాలా గొప్ప విషయం! ఇలా ఏ పాస్టరుకీ జరగదేమో! నా పట్లే ఇలా జరిగిందా! అని ఆశ్చర్యమనిపించింది.

– నాతో కూడా భోజనము చేయువాడు నాకు విరోధముగా తన మడమ యెత్తెను అన్న వాక్యం నిజంగా మా జీవితాల పట్ల జరిగింది. హెబ్రీ 4:15 ప్రకారం మన ప్రధాన యాజకుడైన యషువ మెస్సీయ మన బలహీనతలయందు మనతో సహానుభవము కలిగిన వాడు గనుక జయించగలిగాము.

ఇక సువార్త విషయంలో మీకు ఏ విధమైన సందేహములున్ననూ 9298903470 ఫ్రీ ఫోన్‌కి మిస్‌కాల్ యివ్వండి. లిటరేచర్ కావలసినవారు మలికిపురం అడ్రస్సుకు లెటర్ వ్రాయండి. నా కంఠంలో ప్రాణమున్నంతవరకూ నేను పరమతండ్రియొక్క సువార్తను బహు బలముగా చేయునట్లుగా మీరందరూ ప్రార్థించండి. అందరికీ షలోం

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును

**Isaac E. Kusuma**
**Online A/C No. ABG 10025001028**
**Bank Code 0361**
**Andhra Bank**
**Malikipuram-533 253, E.G.Dist**

**Isaac Kusuma**
**Online A/C No. 30961655735**
**Bank Code 12692**
**State Bank of India**
**Malikipuram-533 253, E.G.Dist**

**Isaac E. Kusuma**
**Online A/C No. 62128006892**
**Bank code 21219**
**State Bank of Hyderabad**
**Malikipuram 533 253, E.G.Dist**

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved